క్లుప్తంగా

'దివ్య'మైన అవార్డు



అవార్డు అందుకుంటున్న కొందుర్గు కేజీబీవీ విద్యార్థిని

కొందుర్గు: కొందుర్గు కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థి దివ్య శుక్రవారం సీఎం సలహారు వేంనరేందర్‌రెడ్డి, కలెక్టర్ నారాయణ రెడ్డి, ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా బెస్ట్ స్టూడెంట్ అవార్డు అందుకున్నారు. 2024– 25లో ఎంపీహెచ్‌డబ్ల్యూ ద్వితీయ సంవత్సరంలో జిల్లా టాపర్‌గా నిలిచి అందరి మన్ననలు అందుకున్నారు. స్కూల్ సిబ్బంది, తోటి విద్యార్థులు దివ్యను అభినందించారు.

హామీలకు మోసపోవద్దు



ఇరుకుంట తాండలో అవగాహన కల్పిస్తున్న లా స్కూల్ విద్యార్థులు

శంకర్‌పల్లి: ఎన్నికల సమయంలో నాయకులు ఇచ్చే హామీలకు ప్రజలు మోసపోవద్దంటూ శుక్రవారం ఇక్ఫాయ్ డీమ్డ్ విశ్వవిద్యాలయం లా స్కూల్ విద్యార్థులు ఇరుకుంటతండాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ఓటు హక్కుకు ఉన్న విలువను తెలియజెప్పే నాటకాన్ని ప్రదర్శించారు. విద్యా హక్కు, శ్రామిక దోపిడీ గురించి వివరించారు. భారత రాజ్యాంగం పౌరులకు విశేష అధికారాలను అందించిందని, వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికల్లో ఓటును సక్రమంగా వినియోగించుకుని, సరైన వ్యక్తిని నాయకుడి ఎన్నుకోవాలన్నారు.

మోసకారులతో జాగ్రత్త



బిల్డింగ్ పైన రూఫ్ టాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య, మున్సిపల్ కమిషనర్

శంకర్‌పల్లి: డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్దకు వచ్చి ఉచిత హామీలు, సలహాలు ఇచ్చే నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి పట్టణ శివారులోని డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై.. జెండాని ఎగురవేశారు. అనంతరం లబ్ధిదారులు మంచి నీరు, బస్టాప్, విద్యుత్ బిల్లులు అధికంగా రావడం, రోడ్లు తదితర సమస్యలను విన్నవించారు. అనంతరం బిల్డింగ్ పై కప్పు(రూఫ్ టాప్) నుంచి నీరు లీకేజీ అవుతుందని, ఫ్లోరింగ్ చేయించాలని కోరగా.. ఎమ్మెల్యే యాదయ్య, మున్సిపల్ కమిషనర్ యోగేశ్‌లు బిల్డింగ్‌పైకి స్వయంగా వెళ్లి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులు ప్రశాంతంగా ఉండాలని, వారికున్న అన్ని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారమయ్యేలా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, నాయకులు గోపాల్‌రెడ్డి

సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

- సీఐ విజయ్‌కుమార్
- బాలాజీ కృప ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత భోజనం ప్రారంభం



ఉచిత భోజన సదుపాయాన్ని ప్రారంభించిన దృశ్యం

షాద్‌నగర్: ప్రతిఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని సీఐ విజయ్‌కుమార్ అన్నారు. బాలాజీ కృప ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం షాద్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులు, వారి బంధువులకు భోజనం అందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీఐ మాట్లాడుతూ.. ఎంతో మంది పేదలు నిత్యం వైద్యం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి వస్తారని, ఇలాంటి వారికి భోజనం పెట్టడం అభినందనీయమని తెలిపారు. సమాజ సేవలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ.. సోమవారం నుంచి శుక్రవారం వరకు మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఆస్పత్రిలో ఉచిత భోజనం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్, డాక్టర్లు సుప్రజ, విష్ణువర్ధన్, గజరాజు సుధీర్, రాకేశ్, సత్యానందం, ఆశంబాబు, అర్జున్‌కుమార్ పాల్గొన్నారు.



మొయినాబాద్: మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న కమిషనర్ ఖాజామొయిజుద్దీన్



మొయినాబాద్: పెద్దమంగళారం శిశుమందిర్ పాఠశాలలో నృత్యం చేస్తున్న చిన్నారులు



షాద్‌నగర్: పట్టణంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే శంకర్, తదితరులు



షాబాద్: ఎంపీడీఓ అపర్ణ తదితరులు



షాద్‌నగర్: బీజేపీ ఆధ్వర్యంలో జెండావందనం



చేవెళ్ల: జాతీయ జెండాతో సత్యసాయి గ్రామర్ స్కూల్ విద్యార్థులు



శంకర్‌పల్లి: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ సురేందర్

వందేమాతరం

చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో శుక్రవారం స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీల ఆఫీసులు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాలను ఎగురువేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, నాయకులు మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని, జాతీయ సమగ్రత, సమానత్వానికి కృషి చేయాలని కోరారు. భారత దేశాన్ని ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానంలో నిలబెట్టేందుకు అన్నిరంగాల వారు విశేషంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. – సాక్షి, బృందం చేవెళ్ల, షాద్‌నగర్



శంకర్‌పల్లి: మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న కమిషనర్ యోగేశ్



షాబాద్: కూరగాయలతో మువ్వన్నెల జెండా



శంకర్‌పల్లి: వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ గోవిందమ్మ, వైస్ చైర్మన్ చంద్రమోహన్



కొందుర్గు: తహసీల్దార్ కార్యాలయం వద్ద వేడుకలు



కొందుర్గు: కేజీబీవీ వద్ద జెండాను ఎగురవేసిన ఎగురవేసి వందనం చేస్తున్న ఉపాధ్యాయులు



కొందుర్గు: ముట్పూర్‌లో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసిన మేధా ట్రస్ట్ నిర్వాహకులు



కొందుర్గు: జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు



కొత్తూరు: జెండా పండుగలో మున్సిపల్ చైర్‌పర్సన్, తదితరులు



కొత్తూరు: విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ, మాజీ ఎంపీపీ



కేశంపేట: తహసీల్దార్ కార్యాలయం ఎదుట జెండావిష్కరిస్తున్న అధికారులు



మొయినాబాద్ రూరల్: కేతిరెడ్డిపల్లిలో జెండాను ఎగరవేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి



మొయినాబాద్‌రూరల్: అమ్డాపూర్‌లో జెండా వందనం



మొయినాబాద్ రూరల్: కేతిరెడ్డిపల్లి చౌరస్తాలో నాయకులు



మొయినాబాద్: తహసీల్ ఆఫీసు వద్ద జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ గౌతమ్‌కుమార్, అధికారులు



చేవెళ్ల: కోర్టు ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి విజయ్‌కుమార్, ఎమ్మెల్యే యాదయ్య



చేవెళ్ల: తహసీల్దార్ కృష్ణయ్య, ఎమ్మెల్యే కాలె యాదయ్య.



చేవెళ్ల: ఆర్డీఓ చంద్రకళ, సీఐ భూపాల్‌రెడ్డి



చేవెళ్ల: దేవరంపల్లి జీపీలో



నందిగామ: తహసీల్దార్ రాజేశ్వర్

మున్సిపల్ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే కాలె యాదయ్య
- చేవెళ్లలో తాత్కాలిక మున్సిపల్ కార్యాలయం ప్రారంభం



మున్సిపల్ తాత్కాలిక కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్

చేవెళ్ల: మున్సిపల్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్లలో ఏర్పాటు చేసిన తాత్కాలిక మున్సిపల్ కార్యాలయాన్ని కమిషనర్ వెంకటేశంతో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ప్రస్తుతం అన్ని శాఖల వారీగా అధికారులు, సిబ్బంది ఉండేందుకు ఇది సరిపోతుందని చెప్పారు. కొత్త భవనం మంజూరయ్యే వరకూ దీన్ని వినియోగించుకోవాలని సూచించారు. చేవెళ్లను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సహాయ సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, నాయకులు డి.వెంకట్‌రెడ్డి, ఎం.క్రిష్టారెడ్డి, ఆగిరెడ్డి, రాములు, మోహన్‌రెడ్డి, మల్లేశ్, రమేశ్, గోపాల్‌రెడ్డి, యాదయ్య, శ్రీనివాస్, మానిక్యరెడ్డి, రవి, వెంకటేశ్, నరేందర్, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

షాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులను దాతలు ప్రోత్సహించాలని ఓల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కమిషన్ జాతీయ అధ్యక్షులు జాకీర్‌షరీఫ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ అన్నారు. పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన పోతుగల్ విద్యార్థి వరుణ్‌తేజ్‌కు రూ.5 వేలు, హైతాబాద్ విద్యార్థి సమతకు రూ.10 వేలు, అక్షితకు రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పామెన నర్సింహులు, రవీందర్‌నాయ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షూస్ అందజేత



విద్యార్థులకు షూ పంపిణీ చేస్తున్న నాయకులు

షాద్‌నగర్ రూరల్: మండల పరిధిలోని ఎలికట్ట ప్రభుత్వ పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ కమిటీ రాష్ట్ర నాయకులు బుడ్డ నర్సింహ్మ, ఆధ్వర్యంలో విద్యార్థులకు షూ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

నెబులైజర్ల అందజేత

మీర్‌పేట: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మీ ర్‌పేట కార్పొరేషన్ 45వ డివిజన్ మాజీ కార్పొరేటర్ అక్కి మాధవి ఆధ్వర్యంలో పలు కాలనీలలో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆమె శ్వాస సమస్యలున్న పలువురు చిన్నారులకు ఉచితంగా నెబులైజర్ పరికరాలను అందజేశారు.

ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం
- షాద్‌నగర్‌లో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు

షాబాద్: ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలో బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్, జ్యోతిబాపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంరతం హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. బీజేపీ కార్యకర్తలు భారత్ మాతాకీ జై అంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్య్ర వేడుకలు పురస్కరించుకొని చేపట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వంచామన్నారు. హర్ ఘర్ తిరంగా వంటి కార్యక్రమాలతో అందరిలో దేశభక్తి పెరిగి జాతీయ ఐక్యత పెంపొందుతుందదన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు తిరంగా యాత్ర నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మండల ఎన్నికల ఇంచార్జీ ప్రభాకర్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు మాణయ్య, మాజీ అధ్యక్షులు కిరణ్‌కుమార్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, బీజేపీ నాయకులు మహేందర్, రాజు, నారాయణ, హరీష్, శ్రీనివాస్, తదితరులున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ పరిధి ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీనూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పన్నాల తులసిరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా పాలమూరి రాజు, ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్, ప్రధాన కార్యదర్శిగా రాజేష్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా పరమానందరెడ్డి, కోశాధికారిగా మురళీధర్‌రెడ్డిని ఎన్నుకున్నారు.

బహిరంగ ప్రకటన

తేదీ: 15.08.2025

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్లు కదారి బాలమణి, పి.భాగ్యమ్మ, జి.నాగమణి, ఇ.క్యాతమ్మ, కె.శారద కలిసి నా క్లయింటుల సొంత ఆస్తి భూమి విస్తీర్ణం 0-17 గుంటలు, సర్వే నం. 125, జనవాడ గ్రామం, శంకర్‌పల్లి మండలం, రంగారెడ్డి జిల్లా గల భూమికి సంబంధించిన పార్టిషన్ గౌరవ I Junior Civil Judge, Chevella, District Ranga Reddy, O.S. No. 379 of 2024లో దావా వేసినారు. పర్వల శ్రీశైలం మరియు ఇతరులు కలసి అనగాని సత్యప్రసాద్ గారితో Sale Deed చేసుకున్నారు మరియు ఇతరుల మీద దావా దాఖలు చేశారని ఇందుమూలంగా సాధారణ ప్రజలకు తెలియజేయదమైనది మరియు గౌరవ I Junior Civil Judge, Chevella, District Ranga Reddy, న్యాయస్థానం జిల్లా పార్టిషన్ దావా మరియు డాక్యుమెంట్లు చెల్లనివిగా ప్రకటించుట కొరకు దావా పెండింగ్‌లో ఉన్నది. అది సదరు న్యాయస్థానం సమక్షంలో పెండింగులో ఉన్నది. పర్వల శ్రీశైలం మరియు అనగాని సత్యప్రసాద్‌తో సదరు ఆస్తికి సంబంధించిన ఎవరైనా ఎలాంటి లావాదేవీలు మరియు ఇతరేత్ర లావాదేవీలు జరిపినచో వారు వారి సొంత పూచికపై చేసినట్లు అవుతుంది మరియు తదుపరిగా వారు వాటి నుండి ఏర్పడే అన్ని పర్యవసానాలకు బాధ్యులు అవుతారు.

Sd/- Shashikanth Tiwari, Advocate
#9-1-184, Near Tiwari's Hanuman Temple
Lalithanagar, Langer House,
Hyderabad- 500 008. T.S. Cell No. 9849236974